ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీకాకుళం
జిల్లా వార్తలు
శుక్రవారం 6 జూన్ 2025





డీసీసీబీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ 7లో



డీఎస్సీకి సిద్ధమవుతున్న యువత

విజయీభవ

- నేటి నుంచి 'మెగా డీఎస్సీ'
- జిల్లాలో ఆరు కేంద్రాల్లో నిర్వహణ
- హాజరుకానున్న 37,982 మంది అభ్యర్థులు
- పకడ్బందీగా ఏర్పాట్లు

శ్రీకాకుళం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): 'మెగా డీఎస్సీ' శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 30 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉమ్మడి జిల్లాలో 37,892 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ సీఎంసీ చూస్తుండగా.. ఎచ్చెర్లలో రెండు సెంటర్లు, నరసన్నపేట, బరంపూర్, టెక్కలి, రాజాంలో ఒక్కో సెంటర్‌ను కేటాయించారు. మొత్తం 178 సెషన్ల తో పరీక్షలు జరుగుతున్నాయి. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంటన్నర ముందుగానే చేరుకోవాలి. నిర్ణీత సమయానికి అరగంట ముందుగానే పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తారు. ప్రతి సెంటర్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌ను నియమించారు. అభ్యర్థులకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైనా తక్షణ సహాయం అందించేందుకు జిల్లా సహాయ కేంద్రాన్ని నెలకొల్పారు. పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులందరికీ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్రం	అభ్యర్థుల సంఖ్య
నరసన్నపేట(కోర్ టెక్నాలజీస్)	12,478
ఎచ్చెర్ల(శ్రీ వెంకటేశ్వర కాలేజీ)	3,755
ఎచ్చెర్ల(శ్రీ శివానీ కాలేజీ - చిలకపాలెం)	7,790
బరంపూర్(స్మిత్ ఆన్‌లైన్ సెంటర్)	1,375
టెక్కలి(ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ)	4,389
రాజాం(జీఎంఆర్ఐ టెక్నాలజీ)	8,195
మొత్తం	37,982

సహాయ కేంద్రాల నెంబర్లు
ఏడీ - 97031 48269
ఏసీజీఈ - 95056 78655
సీనియర్ అసిస్టెంట్ - 89192 12126
కంప్యూటర్ ఆపరేటర్ - 91779 75250

ఆల్ ది బెస్ట్ **అభ్యర్థులూ!**
- పూర్తి సాధనతోనే ఉపాధ్యాయ కొలువు
- ప్రణాళికలతో సాధించడం సులువు

6లో



మొక్క నాటి నీళ్లు పోస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం రూరల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): 'భవిష్యత్ తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించడం, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత' అని కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం సందర్భంగా గురువారం శ్రీకాకుళంలో భారీ ర్యాలీని ఆయన ప్రారంభించారు. పాత్రునివలస ఫ్లైఓవర్ నుంచి ర్యాలీ సాగింది. అనంతరం జిల్లాలో ఒక్క రోజులో 6లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక విభాగం సంయుక్తంగా పాత్రునివలస ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచనల మేరకు జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని ప్రాంభించాం. మొక్క మానవాళి మనుగడకు జీవనాధారం. ప్రతి ఒక్కరూ నివాస పరిసరాల్లో మొక్కలు నాటి.. సంరక్షించాలి. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపొందించేలా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సూచించారు. స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతామని ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. 'మొదటిసారిగా అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాం. మునగ, వేప, బాదం, బొప్పాయి, ఉసిరిక మొక్కలు పంపిణీ చేశాం. అందరూ మొక్కలు నాటాలి. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి. రోజూ యోగా చేస్తే మానసిక ఉల్లాసం, ఆరోగ్యం బాగుంటుంద'ని సూచించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. చెట్లు విరివిగా ఉంటే మంచి వాతావరణం కలుగుతుందన్నారు. మొక్కలను సంరక్షించాలని కోరారు. కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన చిత్రలేఖనం, వ్యాస రచన పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కరుణశ్రీ, జిల్లా అటవీశాఖ అధికారి ఎస్. వెంకటేష్, కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, మహిళ శిశు సంక్షేమ అధికారిణి శాంతిశ్రీ, ఆర్డీవో సాయిప్రత్యూష, తెలుగు యువత సమన్వయకర్త మెండ దాసునాయుడు, పాత్రునివలస మాజీ సర్పంచ్ పంచిరెడ్డి అప్పలనాయుడు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు వెంకటస్వామి పాల్గొన్నారు.

రాధాసాగరంపై వంతెన

ఒడిశాలో భారీ వర్షాలు కురిస్తే చాలు.. ఆ గ్రామం ముంపునకు గురవుతుంది. వరదతో ఆ గ్రామ ప్రజలు అడుగు కూడా బయటకు పెట్టలేరు. బాహ్య ప్రపంచంతో వారికి సంబంధాలు తెగిపోతాయి. వరదలకు కొట్టుకుపోయి గత రెండేళ్లలో ముగ్గురు మృత్యువాతపడ్డారు. రాధాసాగరం గెడ్డపై బ్రిడ్జి నిర్మించాలని మూడున్నర దశాబ్దాలుగా గ్రామస్థులు కోరుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. వంతెన నిర్మిస్తామని గత వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చి మరిచిపోయింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. అధికారంలోకి వస్తే బ్రిడ్జిని నిర్మిస్తామని చెప్పింది. చెప్పినట్లే బ్రిడ్జి కోసం ఇటీవల రూ.90 లక్షలు మంజూరు చేసింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. దీంతో ఎన్నో ఏళ్ల కల నెరవేర నుందని గోకర్ణపురం గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- గోకర్ణపురం వద్ద నిర్మాణానికి శ్రీకారం
- రూ.90లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- నెరవేరనున్న దశాబ్దాల కల
- గ్రామస్థుల్లో ఆనందం

మెళియాపుట్టి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మెళియాపుట్టి మండలంలోని గోకర్ణపురంలో 247 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ గ్రామ జనాభా 1,246 మంది. ఒడిశాలో భారీ వర్షాలు కురిసే సమయంలో మహేంద్రగిరుల నుంచి వచ్చే వరద నీరు గోకర్ణపురంలోని రాధాసాగరం గెడ్డ ద్వారా ప్రవహించి పలాస మండలం మీదుగా సముద్రంలో కలుస్తుంది. 35ఏళ్ల కిందట అప్పటి ఎమ్మెల్యే కలమట మోహనరావు నిధులు మంజూరు చేసి రాధాసాగరం గెడ్డపై బ్రిడ్జిని నిర్మించారు. అయితే, వంతెన ఎత్తు తక్కువగా ఉండడంతో వరదల సమయంలో నీరు పోటు కాసి గోకర్ణపురం గ్రామాన్ని తాకుతోంది. దీంతో ఆ సమయంలో గ్రామస్థులు బయటకు రాలేని పరిస్థితి నెలకొంటోంది. కొన్నిసార్లు ఇక్కడ ప్రమాదాలు జరిగి పలువురు మృతి చెందారు. 2019 ఎన్నికల్లో రాధాసాగరం గెడ్డపై బ్రిడ్జి నిర్మిస్తామని వైసీపీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి ఎమ్మెల్యేగా గెలవడంతో వంతెనపై గ్రామస్థులు ఆశలు పెట్టుకున్నారు. కానీ, (మిగతా 7వ పేజీలో..)



గోకర్ణపురం వద్ద వరదనీటి ప్రవాహం ఇలా..(ఫైల్)

నేటి నుంచి పెంటపోలమ్మ జామి జాతర 8లో

రిమ్స్‌లో సమస్యలెన్నో?

- పనిచేయని లిఫ్ట్‌లు
- అరకొరగా సిబ్బంది
- రోగులకు సక్రమంగా అందని సేవలు



శ్రీకాకుళంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి



గైనిక్‌వార్డు వద్ద మొరాయించిన లిఫ్ట్

అరసవల్లి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి(రిమ్స్‌-జీజీహెచ్)లో సేవలు నానాటికీ దిగజారిపోతున్నాయి. ప్రతి వార్డులోనూ సమస్యలు దర్శనమిస్తూనే ఉన్నాయి. జిల్లా నలుమూలల నుంచి నిత్యం వందలాది మంది రోగులు ఈ ఆస్పత్రికి వస్తుంటారు. కానీ సక్రమంగా సేవలు అందక.. ఆస్పత్రులో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా లిఫ్ట్‌లు పనిచేయకపోవడంతో రోగులపాట్లు వర్ణణాతీతం. తరచూ లిఫ్ట్‌లు మొరాయిస్తున్నాయి. ఇటీవల లిఫ్ట్ మధ్యలో నిలిచిపోగా.. అందులో ఆరుగురు రోగులు, వారి బంధువులు నానా అవస్థలు పడి.. బయటకు వచ్చారు. అలాగే గైనిక్‌వార్డుకు అనుబంధంగా ఉన్న లిఫ్ట్ తరచూ మొరాయిస్తూనే ఉంది. గ్రౌండ్‌ఫ్లోర్‌లో గర్భిణీలను పరీక్షిస్తారు. ల్యాబ్‌రూమ్ కూడా కిందనే ఉంది. సర్జరీ, లేదా ప్రసవం కోసం గర్భిణులను మూడో ఫ్లోర్‌కు తరలించేటప్పుడు లిఫ్ట్ పనిచేయకపోతే నరకయాతన పడుతున్నారు. అలాగే చిన్నపిల్లల విభాగానికి వెళ్లే మార్గంలో సీలింగ్ పెచ్చులూడి భయానకంగా తయారైంది. అక్కడే ఆర్ఎంవో చాంబర్ ఉన్నా.. కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- **930 బెడ్స్.. ముగ్గురే ఎలక్ట్రీషియన్లు**

గతంలో 450 బెడ్స్ ఉన్నప్పుడు ఆస్పత్రి అవసరాలకు సంబంధించి 12మంది ఎలక్ట్రీషియన్లు ఉండేవారు. నేడు 930 పడకలుగా అప్‌గ్రేడ్ అయినా.. కేవలం ముగ్గురు ఎలక్ట్రీషియన్లు మాత్రమే ఉండడం గమనార్హం. కరోనా సమయంలో ఆస్పతిలో 15మంది ఎలక్ట్రీషియన్లు, ఐదుగురు లిఫ్ట్ ఆపరేటర్లు, ప్లంబర్లను నియమించారు. ఇప్పుడు కూడా అదే సంఖ్యలో సిబ్బంది అవసరం. కానీ లేరు. జనరేటర్లు, సబ్‌స్టేషన్, (మిగతా 8వ పేజీలో..)

అభివృద్ధి కరువై.. ఆహ్లాదం కనుమరుగై



అధ్వానంగా నెహ్రూపార్కు-ముత్యాలమ్మకోనేరు

- నామరూపాల్లేని నెహ్రూ పార్కు - కోనేరు
- పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం
- సుందరీకరణ చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి

పలాస, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల మధ్యలో ఉన్న నెహ్రూ పార్కు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఆడుకునేందుకు ఒక్క ఆట వస్తువు కూడా ఇక్కడ ఉండదు. మరోవైపు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దీంతో ఆహ్లాదం కోసం ఎవరైనా ఈ పార్కుకు వెళ్తే నిరాశ తప్పడం లేదు. ఇది ఒకప్పుడు ముత్యాలమ్మ కోనేరు. 18ఏళ్ల కిందట రూ.20లక్షలతో దీనిని పార్కుగా మార్చి.. అప్పటి సీఎం దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి (మిగతా 8వ పేజీలో..)

వివాహ శుభకార్యానికి వచ్చి అనంత లోకాలకు..



అజిత్ (ఫైల్)

- నేలబావిలో స్నానానికి దిగి విద్యార్థి మృతి
- మృతుడిది పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు
- పెంట గ్రామంలో ఘటన

8లో



చెరువులా ఆర్టీసీ కాంప్లెక్స్

- వర్షం, మురుగునీటితో జలమయం

6లో

ప్రశాంతంగా ఎడ్‌సెట్

- జిల్లాలో నాలుగు కేంద్రాల్లో పరీక్ష
- 887 మంది హాజరు

7లో

ఐటీఐ అడ్మిషన్ కౌన్సెలింగ్ ప్రారంభం

- తొలిరోజు 109 మంది హాజరు
- 101 మందికి సీట్లు కేటాయింపు

7లో

ఆల్ ది బెస్ట్ అభ్యర్థులూ!

- పూర్తి సాధనతోనే ఉపాధ్యాయ కొలువు
- ప్రణాళికలతో సాధించడం సులువు
- నేటి నుంచి ఆరు కేంద్రాల్లో డీఎస్సీ పరీక్షలు


గ్రంథాలయంలో పరీక్షకు సన్నద్ధమవుతున్న డీఎస్సీ అభ్యర్థులు



నరసన్నపేట, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీకి పోటీక భారీస్థాయిలో ఉంది. అయితే అభ్యర్థులు ప్రణాళికతో సన్నద్ధమైతే అవకాశాన్ని చేజిక్కించుకోవచ్చు. జిల్లా వ్యాప్తంగా జడ్పీ, ఎంపీపీ, మునిసిపల్, ప్రభుత్వ మేనేజ్‌మెంట్‌ల్లో 458పోస్టులు, ఏజెన్సీ ప్రాంతాల్లో 85 పోస్టులు మొత్తం 543 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు టెట్ వెయిటేజ్ 20శాతం ఉంటుంది. డీఎస్సీ పరీక్షను 160 ప్రశ్నలతో 80 మార్కులకు కంప్యూటర్ బేస్(సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు. శుక్రవారం నుంచి ఈనెల 30 వరకు జిల్లాలో ఐదు కేంద్రాలు, బరంపురం ఒక కేంద్రంలో 44 సెషన్సులో పరీక్షలు జరుగుతాయి. సైకాలజీ, జనరల్ నాలెడ్జ్, మెథడాలజీపై దృష్టిసారిస్తే విజయం సాధించవచ్చని నిపుణులు చెబుతున్నారు. వారేం చెబుతున్నారంటే..

మనో విజ్ఞానమే ధైర్యం

విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం (సైకాలజీ)ను మనో ధైర్యంతో రాయాల్సి ఉంటుంది. టీజీటీ, పీజీటీలకు వారికి తరగతిగది అనువర్తనాల పేరుతో పదిప్రశ్నలు ఇచ్చి ఐదు మార్కులు కేటాయిస్తారు. ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్‌లకు విద్యామనో విజ్ఞానశాస్త్రం పేరుతో 10 మార్కులకు 20 ప్రశ్నలు ఇస్తారు.

- ప్రశ్నను ఒకటికి రెండుసార్లు చదివాకే జవాబు ఎంపిక చేసుకోవాలి.

మెథడాలజీ సబ్జెక్టులు కీలకమే

స్కూల్ అసిస్టెంట్ పరీక్షలు రాసే అభ్యర్థులు ఇంటర్ స్థాయి వరకు ఆయా సబ్జెక్టులపై పట్టుసాధించాల్సి ఉంటుంది. అలాగే మెథడాలజీలో బోధన పద్ధతులు, టీఎల్ఎం తదితర అంశాలపై పట్టుసాధించాల్సి ఉంటుంది. ఎస్జీటీ అభ్యర్థులతే పదోతరగతి స్థాయి వరకు అన్నీ సబ్జెక్టులపై పట్టు ఉండాలి. గణితం, సైన్సు, సోషల్ మెథడాలజీపై పట్టుసాధించాలి. మెథడాలజీలో సబ్జెక్టులో బోధన పద్ధతులు మారుతూ ఉంటాయి. వాటిని అవగాహన చేసుకోవాలి.

- పాఠశాల సహాయకులకు, టీజీటీలకు వైయుక్తిక భేదాలు, అభ్యసనం, మూర్తిమత్వం.. ఎస్జీటీ, పీజీటీ వారికి వైయుక్తిక భేదాలు, అభ్యసన, మూర్తిమత్వంతో పాటు పెరుగుదల వికాసం చాప్టర్ చదవాల్సి ఉంటుంది. ప్రజ్ఞపై కూడా ప్రశ్నలు అడిగే అవకాశం ఉంటుంది.
- సైకాలజీలో రెండో చాప్టర్‌లో వచ్చే అభ్యసనానికి సంబంధించి తరగతి గదిలో అంశాలను ఆన్వయిస్తూ లోతుగా చదవాల్సి ఉంటుంది.
- మూర్తిమత్వాన్ని సులువైన చాప్టర్‌గా పరిగణించినా ఇందులోనే ఎక్కువ తప్పులు చేస్తుంటారు. జాగ్రత్తగా సమాధానాలు రాయాలి.
- పెరుగుదల వికాసం, చాప్టర్ ఎస్జీటీ, పీజీటీ రాసే వారికి మాత్రమే ఉంటుంది. ఈ చాప్టర్‌లో పెరుగుదల వికాసం-సూత్రాలు, వికాశ దశలు, వికాస సిద్ధాంతాలు ప్రత్యేకంగా చదవాలి.
- బీఎడ్ మనో విజ్ఞానశాస్త్ర తెలుగు పుస్తకాలు, డీఎడ్ విద్యామనోవిజ్ఞాన శాస్త్ర తెలుగు అకాడమీ చదవాలి. గత ప్రశ్నపత్రాలను కచ్చితంగా పరిశీలించుకోవాలి.



వర్తమాన అంశాలే మూలం

- జనరల్ నాలెడ్జిలో 20 ప్రశ్నలు అడిగితే 10 మార్కులు ఉంటాయి. కరెంట్ అఫైర్స్‌కు ప్రాధాన్యం పెంచారు. జనరల్ నాలెడ్జిలో వర్తమాన అంశాలతో ముడిపడి ఉన్న ప్రశ్నలు అధికంగా వస్తాయి.
- తాజాగా ఆన్‌లైన్ పరీక్ష ఉండటంతో పరీక్ష తేదీకి రెండు రోజుల ముందువరకు దినపత్రికలు చదవడం మంచిది.
- కరెంట్ అఫైర్స్ కోసం గత ఆరునెలల సమాచారం, సమగ్రంగా, ఏడాది క్రితం వరకు అంశాలను విహంగ వీక్షణ పద్ధతిలో చదవాలి.
- జీకేలో నృత్యాలు, కళలు, ఆవిష్కరణలు, విటమిన్లు, జంతు సంబంధిత ఆసక్తికర సమాచారం.. జలపాతాలు, తెగలు, పత్రికలు, పుస్తకాలు, చారిత్రక కట్టడాలు, రాష్ట్రాల సమాచారం.. హైకోర్టు, సుప్రీంకోర్టు, స్వాతంత్ర్యోద్యమం, జాతీయ-రాష్ట్ర చిహ్నాలు, క్రీడలు, సైన్స్ అండ్ టెక్నాలజీ తదితర అంశాలు చదవాలి.
- ఎస్జీటీలు అయితే కంటెంట్‌ను చదివితే సిలబస్‌లో జీకే కోసం 70శాతం సమాచారం కవర్ అవుతుంది. కరెంట్ అఫైర్స్‌పై ఎక్కువగా దృష్టిసారించాలి.
- గత ప్రశ్నపత్రాలు ఒకసారి చదవడం, చూడడం వల్ల ఏ తరహా ప్రశ్నలు అడుగుతున్నారో తెలుస్తుంది. అలాగే మాక్ టెస్ట్‌లను పరిశీలించాల్సి ఉంది.
- ఏడాదిగా వివిధ పోటీ పరీక్షల జనరల్ స్టడీస్ ప్రశ్నలను పరిశీలిస్తూ ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఆర్థికవ్యవస్థ, పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన ఉంటే చాలా మంచిది.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని.. ఒక్కరోజే పెద్ద హరిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన గురువారం తన అధికారిక నివాసంలో లయన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఒక మొక్కను నాటి, దేశ పరిరక్షణలో భాగం కావాలన్నారు. ఐదు లక్షల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కను నాటడమే కాదు, దాని సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని.. గోనె సంచులను వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నాడ రవికుమార్, నటుకుల మోహన్, బాడాన దేవభూషణరావు, పైడి సిందూర, టెక్కం రాంగోపాల్, బికృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.


పర్యావరణ హిత గోనె సంచులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పుండ్కర్ తదితరులు

జిల్లా కోర్టు ప్రాంగణంలో..

శ్రీకాకుళం లీగల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని.. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా న్యాయాధికారి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. శ్రీకాకుళం జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్కను నాటి సంరక్షిస్తే... భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించిన వారమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో అదనపు జిల్లా న్యాయాధికారి ఫణికుమార్, శాశ్వత లోక్‌అదాలత్ చైర్మన్ సువర్ణరాజు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీధర్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా న్యాయాధికారి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- ఎమ్మెల్యే శిరీష


మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కేటీ రోడ్డు ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్.రామారావు, ఆర్డీవో జి.వెంకటేష్, టీడీపీ నాయకులు గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, మల్లా శ్రీనివాస్, బడ్డ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం రూరల్: మొక్కలు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు


శ్రీకాకుళం రూరల్: పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు

మొక్కలను విరివిగా నాటాలి

రణస్థలం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

- జి.సిగడాం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు కుమరాపు రవికుమార్, బూరాడ వెంకటరమణ, ముద్దాడ గౌరీశ్వరరావు, టంకాల మౌళీశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


రణస్థలం: తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

ప్రతి మొక్కను సంరక్షించాలి

పాతపట్నం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవడం ద్వారా వన మహోత్సవానికి సార్థకత ఏర్పడుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దసీది జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. ఎంపీడీవో పి.చంద్రకుమారి, డీటీ రమణ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రవికుమార్

పెద్దపేట వద్ద..

బూర్జ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పెద్దపేట గ్రామంలోని ఆర్ఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రవికుమార్ హాజరై మొక్కలు నాటారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డీసీసీబీ చైర్మన్ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

బొంతు పీహెచ్‌సీ ఆవరణలో..

జలుమూరు (సారవకోట), జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బొంతు పీహెచ్‌సీ ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. మొక్కలను పెంచడం ద్వారా భావితరాలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. టీడీపీ సమన్వయకర్త బగ్గు అర్చన, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో మోహన్‌కుమార్, ఎంపీపీ కూర్మినాయుడు, వైద్యాధికారులు సుస్మిత, సుధారాణి పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి →


శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పరిస్థితి..

చెరువులా ఆర్టీసీ కాంప్లెక్స్

- వర్షం, మురుగునీటితో జలమయం

శ్రీకాకుళం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): చిన్నపాటి వర్షం వచ్చిందంటే చాలు.. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ చెరువును తలపిస్తుంది. ఈ నీరు వెళ్లేవరకు ప్రయాణికుల ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. గురువారం వర్షం బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం వరకు విరగ కాచిన ఎండతో ప్రజలు ఉక్కపోతకు గురయ్యారు. సాయంత్రం 3.30 గంటల నుంచి వర్షం కురిసింది. ఆపై పిడుగుల మోత.. ఈదురుగాలులు మొదలయ్యాయి. నగరంలో ఆర్ట్స్ కళాశాల మైదానం, కేఆర్ స్టేడియంలో నీరు చేరిపోయింది. ఆర్టీసీ కాంప్లెక్స్ జలమయమైంది. సమీపంలోని మురుగు కాలువల్లోని నీరు కూడా చేరిపోయింది. దివ్యాంగులు, చిన్నపిల్లల తల్లులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నీటిలోనే బస్సులు ఎక్కాల్సి వచ్చింది. ఇక ద్విచక్రవాహనదారులు అవస్థలు అన్నీ ఇన్నీకావు.


ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఓ దివ్యాంగుడి అవస్థలు


ఇది చెరువు కాదు.. ఆర్ట్స్ కళాశాల మైదానం



అరసవల్లి: డీసీఎంఎస్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న చైర్మన్ చౌదరి అవినాష్

మొక్కలతోనే ఆరోగ్య జీవనం

మొక్కలతోనే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల కార్యాలయాల వద్ద విస్తృతంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా సంరక్షణ బాధ్యతలను ప్రజలు తీసుకోవాలని వక్తలు సూచించారు. మొక్కలతో పర్యావరణానికి కలిగే మేలును వివరించారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. వివిధ సంస్థల ఆధ్వర్యంలో గుడ్డ సంచులను పంపిణీ చేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం



అరసవల్లి: డీఎంహెచ్‌వో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న డీఎంహెచ్‌ఓ డా.కె.అనిత



సోంపేట: కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న అదనపు జిల్లా న్యాయాధికారి కిషోర్‌బాబు



అరసవల్లి: ఆదిత్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా దేవదాయశాఖ అధికారి ప్రసాద్ పట్నాయక్ తదితరులు



సంతబొమ్మాళి: మొక్క నాటుతున్న జిల్లా పంచాయతీ అధికారి భారతి



శ్రీకాకుళం లీగల్: మాట్లాడుతున్న నాలుగో అదనపు జిల్లా న్యాయాధికారి ఫణికుమార్



ఎచ్చెర్ల : బీఆర్ఏయూలో మొక్క నాటుతున్న వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని తదితరులు



టెక్కలి: కోటబొమ్మాళి జూనియర్ కళాశాలలో మొక్క నాటుతున్న ఆర్డీవో కృష్ణమూర్తి



ఇచ్ఛాపురం: మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్ రమేష్



పాతపట్నం: కోర్టు ప్రాంగణంలో మొక్క నాటిన జూనియర్ సివిల్ న్యాయాధికారి రోషిణి



ఆమదాలవలస: మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్

ప్రశాంతంగా ఎడ్‌సెట్



శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలించి అనుమతిస్తున్న నిర్వాహకులు

ఎచ్చెర్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): బీఈడీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఎడ్‌సెట్-2025 జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో గురువారం ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. ఎడ్‌సెట్ ప్రాంతీయ సమన్వయకర్త గురుగుబెల్లి స్వామినాయుడు కేంద్రాలను పర్యవేక్షించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో 281కు 253 మంది, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో 180కు 153 మంది, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో 230కు 198 మంది, కోర్ టెక్నాలజీస్‌లో 321కు 283 మంది హాజరయ్యారు. నాలుగు కేంద్రాల్లో కలిపి 1,012కు గాను 887 మంది హాజరయ్యారు.

ప్రశాంతంగా లాసెట్

మూడేళ్ల, ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీ, రెండేళ్ల ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం గురువారం ఏపీ లాసెట్-2025 ఆన్‌లైన్‌లో ప్రశాంతంగా జరిగింది. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో 279కు 193 మంది హాజరుకాగా 86 మంది గైర్హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల(ఎచ్చెర్ల)లో 179కు 136 మంది హాజరుకాగా, 43 మంది గైర్హాజరయ్యారు.

ఆదిత్య విద్యార్థినికి అభినందన



రుక్సాద్

ఇచ్ఛాపురం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థిని షేక్ రుక్సాద్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా అవార్డును ఇటీవల ప్రదానం చేసింది. ఈ విద్యార్థిని బైపీసీలో 982 మార్కులతో మంచి ప్రతిభ కనబరిచింది. విద్యార్థిని తండ్రి షేక్ మహ్మద్ ట్యాక్సీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తల్లి రెహమాన్ బేగం గృహిణి. ప్రతిభ అవార్డు అందుకున్న రుక్సాద్‌కు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వీ రమణ, యాజమాన్య ప్రతినిధులు రాజేంద్రప్రసాద్, శేఖర్, కామేష్ తదితరులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పొందూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పొందూరు ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ యోగేశ్వరరావు, ఏఈ సుధీర్ తెలిపారు. 11 కేవీ విద్యుత్ వైర్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

ఐటీఐ అడ్మిషన్ కౌన్సెలింగ్ ప్రారంభం



మొదటి ర్యాంకర్ చిరంజీవికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న జిల్లా ఉపాధి కల్పనాశాఖాధికారి సుధ, జిల్లా కన్వీనర్ సుధాకరరావు

ఎచ్చెర్ల, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ప్రవేశం కోసం అడ్మిషన్ కౌన్సెలింగ్ ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో గురువారం ప్రారంభమైంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన విద్యార్థులకు పదో తరగతిలో మార్కులు, రిజర్వేషన్ ప్రాతిపదికన ఆహ్వానించారు. జిల్లా ఉపాధి కల్పన శాఖాధికారి కె.సుధ, జిల్లా అడ్మిషన్ల కన్వీనర్, ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకరరావు పర్యవేక్షణలో ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ జరిగింది. తొలిరోజు 277 మందిని పిలవగా 109 మంది హాజరయ్యారు. 101 మంది వివిధ ఐటీఐల్లో సీట్లు పొందారు. రెండో రోజు శుక్రవారం 278వ ర్యాంకు నుంచి 562వ ర్యాంకు వరకు 284 మందిని పిలిచారు. ఈ నెల 8వ తేదీ వరకు కౌన్సెలింగ్ కొనసాగుతుంది. అనివార్య కారణాలతో నిర్దేశించిన తేదీల్లో హాజరుకాని విద్యార్థులకు ఈ నెల 10న ఉదయం 9నుంచి 11 గంటల వరకు కౌన్సెలింగ్ ఉంటుంది.

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

కవిటి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కవిటి గ్రామస్థులు, ఉషోదయ యువజన సంఘ సభ్యులు కలసి పుటియాదల బీలప్రాంతంలోనున్న ఎల్లమ్మ తల్లికి గురువారం మొక్కులు చెల్లించారు. గ్రామంలో చింతామణి ఉత్సవాన్ని నిర్వహించిన అనంతరం ఎల్లమ్మతల్లికి పూజలు నిర్వహించడం ఆనవాయితీ అని చెప్పారు. ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురిసి, పంటలు సరిగా పండాలని కోరుతూ గ్రామస్థులు పూజలు చేశారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా మధుసూదనరావు

పొందూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సీహెచ్ మధుసూదనరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆంధ్రా యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ అండ్ ఆర్కియాలజీ ప్రొఫెసర్‌గా ఉన్న మధుసూధనరావు బదిలీపై ఇక్కడికి ప్రిన్సిపాల్‌గా వచ్చారు.

వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ జగన్

ఆమదాలవలస, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ జగన్ అని రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి బోర గోవిందరావు, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లీశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాజశేఖరరెడ్డికి ముఖ్యమంత్రి పదవితో గుర్తింపు ఇస్తే.. ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచి పంగనామాలు పెట్టిన ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను వెన్నుపోటు పొడిచి అధికారం చేజిక్కించుకున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓడి ఏడాది కాలం కావడంతో వెన్నుపోటు దినం పేరుతో ప్రథమ వర్ధంతిని నిర్వహించారన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను విమర్శించే స్థాయి చింతాడ రవికుమార్‌కు లేదన్నారు.

పార్టీ కమిటీలు పటిష్ఠంగా పనిచేయాలి: ఎంపీ కలిశెట్టి



టీడీపీ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సత్కరిస్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, చౌదరి నారాయణమూర్తి తదితరులు

ఎచ్చెర్ల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా పార్టీ కమిటీలు మరింత పటిష్ఠంగా పనిచేయాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. చిలకపాలెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం మండల పార్టీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. ప్రజలకు పథకాలు చేరువయ్యేలా పార్టీ శ్రేణులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, కూటమి నేతలు గాలి వెంకటరెడ్డి, పైడి ముఖలింగం, బల్లాడ అరుణ, కొత్తకోటి అమ్మినాయుడు, అల్లుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మండల టీడీపీ అధ్యక్షునిగా బెండి మల్లేశ్వరరావు

మండల టీడీపీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత కమిటీ సభ్యులనే మరోసారి కొనసాగించేలా పార్టీ శ్రేణులు నిర్ణయించాయి. మండల టీడీపీ అధ్యక్షునిగా బెండి మల్లేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శిగా వావిలపల్లి రామకృష్ణలను తిరిగి ఎన్నుకున్నారు. వీరిద్దరూ 2014 నుంచి ఇదే బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

వివాహిత అదృశ్యం

శ్రీకాకుళం క్రైం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): తన కుమార్తె అదృశ్యమైందంటూ శ్రీకాకుళం నగరంలోని గాజుల వీధికి చెందిన ఆచంట శ్రీనివాసరావు గురువారం శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... శ్రీనివాసరావు పోలీసు శాఖలో హోమ్‌గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నారు. తన కుమార్తె సాయిప్రియ(23)ను మే 11న విజయనగరం జిల్లా పూసపాటిరేగకు చెందిన బండారు శ్రీనివాసరావుకు ఇచ్చి వివాహం చేశారు. ఆమె బుధవారం శ్రీకాకుళంలో గల తన కన్నవారింటికి వచ్చి, స్నేహితులను కలుస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి తిరిగి రాకపోవడంతో గురువారం ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండో పట్టణ సీఐ ఈశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

8న గురుపూర్ణిమ మహోత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 8న షిరిడి సాయి ఆలయాల్లో గురుపౌర్ణమి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బొందిలీపురంలో ఉన్న సాయి దర్బార్‌లో 8న సామూహిక కుంకుమార్చనలు, హోమం చేయనున్నట్టు తెలిపారు. 9న 108 కలశాలతో మహిళలు నాగావళి నదీతీరంలో ఉన్న నాగేశ్వరస్వామికి అభిషేకం, రొట్టెల పండుగ నిర్వహించనున్నట్టు అర్చకులు సంతోష్, సురేష్ తెలిపారు.

శివబాలాజీ ఆలయ వార్షికోత్సవం

స్థానిక శివ బాలాజీ దేవాలయంలో 16వ వార్షికోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కల్యాణ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

డీసీసీబీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

శ్రీకాకుళం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌గా శివాల సూర్యనారాయణ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం నగరంలోని దండి వీధిలో ఉన్న డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆమదాలవలస ఎమ్మెల్యే, ఏపీ అసెంబ్లీ పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై.. డీసీసీబీ చైర్మన్‌కు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ దత్తి సత్యనారాయణ, డీసీఓ నగేష్, సహకార సంఘాల సీఈఓలు, బ్యాంకు సీనియర్ అధికారులు చైర్మన్‌ను అభినందించారు.

రాధాసాగరంపై వంతెన

(ఐదో పేజీ తరువాయి)

ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో గడపగడపకు వైసీపీ కార్యక్రమం కోసం ఆ గ్రామానికి వెళ్లిన అప్పటి ఎమ్మెల్యే రెడ్డి శాంతిని సొంత పార్టీ సర్పంచ్ శనపతి రవికుమార్‌తోపాటు గ్రామస్థులు అడ్డుకున్నారు. గత ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము గెలిస్తే వంతెన నిర్మిస్తామని టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు హామీ ఇచ్చారు. అనుకున్నట్లే ఆయన ఎమ్మెల్యేగా గెలవడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇటీవల బ్రిడ్జి నిర్మాణానికి సుమారు రూ.90లక్షలు నిధులు మంజూరు చేసి భూమిపూజ చేశారు. నిధులు సరిపోకపోతే మరో రూ.60 లక్షలతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపించనున్నారు. త్వరలో పాతబ్రిడ్జి స్థానంలో కొత్తది నిర్మించనున్నారు. దీంతో 35 ఏళ్ల నాటి కల నెరవేరనుందని గ్రామస్థులు సంబరపడుతున్నారు.

రెండేళ్లలో ముగ్గురి మృతి

గోకర్ణపురం వద్ద రాధాసాగరం గెడ్డపై గతంలో నిర్మించిన వంతెన తక్కువ ఎత్తులో ఉండడంతో వరదల సమయంలో ఇక్కడ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గత రెండేళ్లలో ముగ్గురు మృతి చెందారు. గత ఏడాది గోకర్ణపురం గ్రామానికి చెందిన యవ్వారి శ్రీనివాసరావు నిత్యావసర సరుకుల కోసం గొప్పిలి గ్రామానికి వెళ్లాడు. సరుకులు తీసుకుని ఇంటికి వచ్చేందుకు బ్రిడ్జిని దాటుతున్న సమయంలో ఒక్కసారిగా వరద నీరు రావటంతో కొట్టుకుపోయాడు. మూడు రోజులపాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గెడ్డలో జల్లెడ పట్టి శ్రీనివాసరావు మృతదేహాన్ని బయటకు తీశారు. అదే ఏడాది నందవ గ్రామానికి చెందిన సవర ధనంజయ్ తన ద్విచక్ర వాహనంపై కూరగాయలు అమ్మడానికి వెళ్తూ వరదకు కొట్టుకుపోయాడు. స్థానికులు ఆయన్ను రక్షించారు. రెండేళ్ల కిందట పెదంచల గ్రామానికి చెందిన వ్యక్తితో పాటు గోకర్ణపురం గ్రామానికి చెందిన సరోజిని నీటిలో కొట్టుకుపోయి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణంతో ఇన్నాళ్లకు తమ కష్టాలు తీరనున్నాయని, రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొంటున్నారు.

రుణపడిఉంటాం

బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉంది. గత వైసీపీ ప్రభుత్వం మమ్మల్ని మోసం చేసింది. దీంతో టీడీపీలో చేరాను. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మా కష్టాలను చూసి వంతెన నిర్మాణానికి నిధులు ఇచ్చారు. 35ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం దొరికింది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

- శనపతి రవికుమార్, సర్పంచ్, గోకర్ణపురం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

జిల్లాలో గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. బూర్జ మండలం లాభాం సమీపంలో ఓ విద్యార్థిని, నందిగాం మండలం పెద్ద బాణాపురం సమీపంలో మినీ వ్యాన్ డ్రైవర్ మృత్యువాతపడ్డారు.

లాభాం వద్ద ట్రాక్టర్‌ను తప్పించబోయి విద్యార్థిని..


కేతన (ఫైల్‌ఫొటో)

బూర్జ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని లాభాం గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 9వ తరగతి విద్యార్థిని మృతి చెందగా, ఆమె తండ్రికి తీవ్ర గాయా లైనట్లు ఎస్ఐ మొజ్జాడ ప్రవల్లిక తెలిపారు. పోలీసులు తెలిపిన వివరా లిలా ఉన్నాయి. ఆమదాలవలస పట్టణం ఐజే నాయుడు కాలనీకి చెందిన కాయల కేతన, తండ్రి కాళి దాసుతో కలిసి ద్విచక్ర వాహనంపై గుత్తావిల్లి నుంచి రాజాం పని నిమిత్తం వెళుతూ అదే సమయంలో ముందు వెళ్తున్న ఇటుకల ట్రాక్టర్‌ను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో తలకు బలమైన గాయం తగిలి కేతన అక్కడి కక్కడే మృతి చెందింది. తండ్రి కాళిదాసుకు భుజం మీదుగా ట్రాక్టర్ చక్రం వెళడంతో తీవ్రగాయాలు కాగా 108లో శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. మృతురాలి తల్లి శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రిలో సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తుండగా తండ్రి చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగి స్తున్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ ప్రవల్లిక సిబ్బందితో కలిసి పరిశీలిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పెద్ద బాణాపురంలో లగేజీ వ్యాన్ డ్రైవర్..


క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు, వాహన చోదకులు

నందిగాం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పెద్దబాణా పురం సమీపంలో జాతీ య రహదారిపై గురు వారం జరిగిన రోడ్డు ప్రమాదం లో మినీ లగేజ్ వ్యాన్ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నా యి.. తెలంగాణా రాష్ట్రం నల్లగొండ జిల్లా హను మాపూర్ గ్రామానికి చెందిన వంగేటి సురేం దర్ రెడ్డి (38) హైదరాబాద్ నుంచి భువనేశ్వర్ టీవీ మెటీరియల్‌తో టెక్కలి నుంచి పలాస వైపు వ్యాన్‌తో వెళ్తుండగా పెద్ద బాణాపురం సమీపంలో ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీకొంది. దీంతో డ్రైవర్ క్యాబిన్‌లో చిక్కుకున్నాడు. వెంటనే పోలీసులు, వాహన చోదకులు, హైవే అంబులెన్స్ సిబ్బంది శ్రమించి బయటకు తీసి చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. నందిగాం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు..


చిరంజీవులు (ఫైల్)

జలుమూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీముఖ లింగం గ్రామానికి చెందిన సీపాన చిరంజీవులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. చిరంజీవులు మద్యానికి బానిసై మం గళవారం ఇంటి వద్దనే పురుగులు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే కుటుం బ సభ్యులు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకు ళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా క్క డ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి తల్లిదండ్రులు పార్వతి, కృష్ణమూర్తి ఉన్నారు. పోషించాల్సిన కుమారుడు మృతిచెందడంతో ఎలా బతికేదని వారు బోరున విలపిస్తున్నారు. తండ్రి కృష్ణమూర్తి ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్‌బాబు తెలిపారు.

మహిళ బ్యాగ్‌లో గొలుసు చోరీ

శ్రీకాకుళం క్రైం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం నగరానికి చెందిన కోరాడ రామలక్ష్మి భర్తతో చిలకపాలెంలోని వివాహానికి వెళ్లి గురువారం ఆటోలో తిరుగు వస్తున్న సమయంలో శ్రీకాకుళం పీఎన్‌కాలనీలోకి ప్రవే శించేసరికి ఆమె మెడలో గొలుసు తెగిపోయింది. ఆమె భర్త డ్రైవర్ పక్క సీటులో కూర్చోగా మరో ఇద్దరు గుర్తుతెలియని మహిళలు రామలక్ష్మి పక్క న కూర్చొన్నారు. ఆమె గొలుసు తెగిపోయిందని గమనించి ఆ ఇద్దరు మహిళలు బ్యాగ్‌లో వేసుకోవాలని సూచించారు. వారు అదే కాలనీ జంక్షన్‌కు వచ్చే సరికి ఆటో దిగిపోయారు. అనం తరం సదరు మహిళ లక్ష్మీటాకీస్ వద్దకు వచ్చేసరికి బ్యాగ్‌ను చూసుకునేసరికి బ్యాగ్ కత్తిరించి ఉండడంతో ఒక్కసారిగా అవాక్కయింది. గొలుసు చోరీ జరిగిందని గమ నించి వెంటనే రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

రెండు తులాల బంగారం అపహరణ


బీరువాను పరిశీలిస్తున్న సీఐ, క్లూస్‌టీమ్

కొత్తూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బలద గ్రామంలో కంచరం పురుషోత్తం ఇంటిలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొర బడి తాళాలు పగలు గొట్టి బీరువాలోని రెండు తులాల బంగారు ఆభర ణాలను చోరీ చేసినట్లు సీఐ సీహెచ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం బంధువుల వివాహానికి పురుషోత్తం కుటుంబ సభ్యులతోకలిసి వెళ్లారు. అయితే గురు వారం తెల్లవారుజామున ఇంటి తలుపులు తీసి ఉండడాన్ని గమనించిన స్థానికులు ఆయనకు సమాచారం ఇవ్వడంతో వచ్చి పరిశీ లించి చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈ మేరకు పురుషోత్తం ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. క్లూస్ టీం వచ్చి ఆధారాలను సేకరించారు.

నేడు హిరమండలం, ఎల్‌ఎన్‌పేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

హిరమండలం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): హిరమండలం, ఎల్‌ఎన్‌పేట మండలాల్లో శుక్ర వారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని టెక్కలి ట్రాన్స్‌కో ఈఈ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పాతపట్నం ఫ్లైఓవర్ వద్ద 132 కేవీ విద్యుత్ లైన్ మారుస్తున్నందున ఈ రెండు మండలాల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు విదుత్‌నిలుపుదల చేస్తున్నామని, వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.

వివాహ శుభకార్యానికి వచ్చి అనంత లోకాలకు..

- నేలబావిలో స్నానానికి దిగి విద్యార్థి మృతి
- మృతుడిది పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు

జి.సిగడాం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): స్నేహితుడి బంధువుల వివాహానికి వచ్చి ఓ విద్యార్థి మృత్యువాత పడిన ఘటన పెంట గ్రామంలో బుధవారం సాయంత్రం సంభ వించగా గురువారం బయటపడింది. వివాహ వేడుకలు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తాడనుకున్న కుమారుడు మరి రాలేడని తెలుసుకుని ఆ తల్లి తల్లడిల్లగా ఆమెను వారించడం ఎవరితరమూ కాలేదు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణం దుగ్గాన వీధికి చెందిన దుగ్గాన అజిత్ కుమార్ (18) విజయవాడలో ఓ ప్రైవేటు యూనివర్సిటీలో బీటెక్ సీఎస్‌ఈ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. సెలవులకు స్వగ్రామం వచ్చిన అజిత్ కుమార్ విజయ నగరం జిల్లా సంతకవిటి మండలం పుల్లిట గ్రామంలో తన స్నేహితుడు తామాడ మహేష్ చెల్లి వివాహానికి బుధవారం వచ్చాడు. పుల్లిట గ్రామానికి సుమారు 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెంట గ్రామంలో నేల బావి వద్దకు స్నేహితులు తామాడ మహేష్, చిట్టివలస కుమార్, రాజులతో కలిసి స్నానానికి వెళ్లాడు. అజిత్ కుమార్ స్నానానికి దిగి ఈత రాకపోవడంతో బావిలో మునిగి పోతుండగా స్నేహితులు బావి లో దూకి కాపాడేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఫలితం కనిపించక పోవడం తో పెంట గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. వారు మృతుడి తల్లి సుజాత కు ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న తల్లి, చెల్లిలతోపాటు బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని విలపించారు. నేలబావిలో 30 అడుగుల లోతులో నీరు ఉండడంతో గ్రామ స్థుల సహకారంతో మోటార్లతో నీటిని బయటకు తోడించి మృత దేహాన్ని బయటకు తీశారు. మృతుడి తండ్రి శ్రీనివాసరావు 15 ఏళ్ల కింద మృతిచెందగా తల్లి అజిత్ కుమార్‌ని ఉన్నత చదువులు చదివిస్తోంది. కళ్ల ముందు పెరిగిన కుమారుడు విగత


నేలబావి వద్ద గుమికూడిన గ్రామస్థులు, సొమ్మసిల్లిన మృతుడి తల్లి సుజాతకు సపర్యలు చేస్తున్న బంధువులు, రోదిస్తున్న కుటుంబ సభ్యులు

జీవిగా కనిపించడంతో ఆమె బోరున విలపించి సొమ్మసిల్లింది. గ్రామస్థుల సమా చారం మేరకు ఎస్ఐ వై.మధుసూదనరావు, ఏఎస్ఐ పి.శంకరరావు సిబ్బందితో గురు వారం ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహానికి శవ పంచ నామా చేసి పోస్టుమార్టం నిమిత్తం రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కూటమి ప్రభుత్వంతో మంచి రోజులు

- ఎమ్మెల్యే గౌతు శిరీష


బాలిగాంలో విత్తనాలు, ఎరువులు అందజేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

హరిపురం, జూన్5(ఆంధ్ర జ్యోతి): కూట మి ప్రభుత్వంతో రైతులకు మంచి రోజులు వచ్చా యని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నా రు. బాలిగాంలో గురువారం రైతులకు రాయితీ పై విత్తనాలు, పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు సంక్షేమం కోసం తపన పడేది ఒక్క సీఎం చంద్రబాబు మాత్రమేనని, రాయితీపై విత్త నాలు, పచ్చిరొట్ట, ఎరువులు, పనిముట్లను అందజేస్తున్నామని, వీటిని వినియోగించు కోవాలని కోరారు. మరో వారం రోజుల్లో రైతుభరోసాను రైతు ఖాతా ల్లో వేయను న్నట్లు చెప్పారు. ఐదేళ్లగా నిర్లక్ష్యానికి గురైన పంట కాలువలు, నీటి వనరులను పునరు ద్ధరించే చర్యలు చేపడు తున్నామని, శివారు భూములకు సాగు నీరందించనున్నామన్నారు. అలాగే దున్నారు, బాలిగాం గ్రామాల్లో వన మహో త్సవంలో భాగంగా మొక్కలు నాటా రు. కార్యక్రమంలో ఏంపీడీవో రమణమూర్తి, ఏడీఏ మధు, ఏవో నాగరాజు, ఏపీఎం హరికృష్ణ, టీడీపీ నాయకులు బావన దుర్యోధన, రట్టి లింగ రాజు, లబ్బ రుద్రయ్య, బమ్మిడి కర్రయ్య, తమిరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఎత్తిపోతల'తో సాగునీరందిస్తాం

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జలుమూరు (సారవకోట), జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బొంతు ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేసి రైతులకు సాగునీ రందిస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీ పీ ప్రభుత్వం అలసత్వం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కూటమి ప్ర భుత్వం వచ్చిన తరువాత పనులు చేపట్టా మన్నారు. ఈ పథకం వల్ల 69 గ్రామాలకు చెందిన 11,700 ఎకరాలకు సాగునీరందు తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియో జకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించండి

జలుమూరు (సారవకోట), జూన్ 5(ఆం ధ్రజ్యోతి): వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేలు అందించాలని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి సూచించారు. బొంతు ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోగులకు నమ్మకం కలిగేలా వైద్యసేవలందించి వారి మన్నలను అందుకోవాలన్నారు. కార్యక్రమం లో వైద్యాధికారులు సుస్మిత, సుధారాణి, ఎంపీడీవో మోహన్‌కుమార్, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీపీ చిన్నాల కూర్మినాయు డు, టీడీపీ నాయకులు కత్తిరి వెంకటరమ ణ, సురవరపు తిరుపతిరావు పాల్గొన్నారు.


బొంతు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నేటి నుంచి పెంటపోలమ్మ జామి జాతర



కాశీబుగ్గ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పలాస-కాశీబుగ్గ పట్టణంలోని పదో వార్డు పెంటవీధి- పొందర వీధిలో పెంట పోలమ్మ జామి జాతర శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పెంట సంజీత్‌కుమార్, షణ్ముఖ రావు, ఉమాకాంత్, కె.విజయ్ తదితరులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసు కుంటున్నామన్నారు. అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పలు వీధులను విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. తొలిరోజు మహా భోగ నివేదన, అమ్మవారి దర్శనం, శనివారం సహస్ర కుంకుమార్చన, ఆదివారం ముర్రాటలు సమ ర్పించడం, సోమవారం గాజులతో అర్చన, మంగళవారం ఘటోత్స వం నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి సమయా ల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. జంట పట్టణాల ప్రజలు జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించాలని కోరారు.

రిమ్స్‌లో సమస్యలెన్నో?

(ఐదో పేజీ తరువాయి)

పవర్ ప్యానల్స్ మెయింటెనెన్స్ కోసం 12 మంది సిబ్బంది ఉండాలి. దీనికి సంబంధించి ఇంజనీరింగ్ శాఖ.. ఎవరినీ నియమించలేదు. ఎలక్ట్రీషియన్లే లిఫ్టు ఆపరేటర్లుగా తాత్కా లికంగా వ్యవహరిస్తున్నారు. ఆస్పత్రిలో తరచూ విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో కేబుల్స్ కాలిపో తున్నాయి. ముగ్గురితోనే ఎలా నెట్టుకొస్తున్నారో.. ఆ దేవుడికే తెలియాలి. ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని రోగులు ప్రశ్నిస్తున్నారు.

- ఫిర్యాదు పెట్టెలు ఎక్కడా?

ఆస్పత్రిలో రోగులకు, సక్రమంగా వైద్యసేవలు అందకపోయినా.. ఇతర ఇబ్బందులు ఎదురైనా ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి. సేవల్లో లోపాలు ఎదురైతే.. రోగులు ఫిర్యాదు చేసేలా.. ప్రత్యేక పెట్టెలను ఏర్పాటు చేస్తామని ఆస్పత్రి అధికారులు గతంలో ప్రకటించారు. కానీ, ఎక్కడా ఫిర్యాదు పెట్టెలు కానరావడం లేదు. ఫిర్యాదు పెట్టెలతోపాటు ఆస్పత్రిలో ఆర్‌ఎంవో, సూపరింటెండెంట్ ఫోన్ నెంబర్లను అన్ని విభాగాల వద్ద కనిపించేలా ఏర్పాటు చేస్తే ఫలితం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

- అభివృద్ధి కమిటీ సమావేశం ఎప్పుడో...?

కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయినా.. ఇంతవరకూ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ (హెచ్‌డీఎస్) సమావేశం నిర్వహించలేదు. ఆస్పత్రిలో సమస్యలు, అవసరాలు, తీసుకోవా ల్సిన చర్యలపై సమగ్ర అవగాహన, బాధ్యత ఉండాలంటే.. హెచ్‌డీఎస్ సమావేశం నిర్వ హించాల్సిన అవసరం ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రిమ్స్‌లో సమస్యల పరిష్కారం తోపాటు మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లావాసులు కోరుతున్నారు.

ముగిసిన హలహలేశ్వర విగ్రహ ప్రతిష్ఠోత్సవం

నరసన్నపేట, జూన్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపాడు వద్ద ఉన్న హల హలేశ్వర స్వామి ఆలయ పునః ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఐదు రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వ హించారు. ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద స్వా మి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సత్యవరం అగ్రహార రుత్వికులు ఆధ్వర్యంలో విశేష హోమాలు, పూర్ణాహుతి, గర్తాన్యాసం, పండిత సత్కా రం తదితర కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. శ్రీనివాసనంద స్వామి మాట్లాడుతూ.. సనాత న హిందూధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

భక్తిశ్రద్ధలతో అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ

టెక్కలి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): బొప్పాయిపురం పంచాయతీ నీలా పురం గ్రామంలో అభ యాంజనేయస్వామి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠ గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో బగాది శేషగిరి, ధవళ రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

జలగలింగుపురంలో..


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

మెళియాపుట్టి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): జలగలింగుపురంలో నూతనం గా నిర్మించిన పాల పోలమ్మ అమ్మవారి గుడి ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠ గురువారం నిర్వహించారు. గత మూడు రోజులుగా చాపర రాజరాజేశ్వరి పీఠాధిపతి వనమాలి వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలతో సామూహిక కుంకుమ పూజలు చేయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణమూర్తి తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు


సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

నందిగాం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాంపురం పంచాయతీ చిన్నలక్ష్మీ పురంలో జడ్డమ్మతల్లి అమ్మవారి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠో త్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పురోహితులు శతపతి ప్రసాదరావు శర్మ, ఇతర రుత్వి కుల పర్యవేక్షణలో విశేష పూజల, ధాన్యాదివాసం, ధ్వజారోహణ, హో మం, అష్టది గ్రంధనం, నవగ్రహ, సర్వతోరణం తదితర పూజలు నిర్వ హించారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ, యంత్ర, శిఖర ప్రతిష్ఠతో పాటు మహాన్నప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ముగిసిన గ్రామదేవత ఉత్సవాలు

వజ్రపుకొత్తూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): సీతాపురంలో గ్రామదేవత కాళీమాత ఉత్సవాలు ముగిశాయి. మూడురోజుల పాటు జరిగిన ఉత్స వాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. పగటి వేషాలు ఆకట్టుకున్నాయి. కాళీ మాత ఆలయంలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా ధ్వజారోహణ


ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు

జలుమూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగేశ్వరస్వామి పాంచరాత్ర కల్యాణ మహోత్సవాల సందర్భం గా గురువారం రాత్రి ధ్వజారోహణ నిర్వహించారు. గ్రామ పురోహితులు బంకుపల్లి భూషణశర్మ నేతృత్వంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, కళారాధన, మండపారాధన, అష్టదిక్పాలకులకు ఆహ్వానం పలికినట్లు అ ర్చకుడు నారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవో పి.ప్రభా కరరావు, అర్చకులు వెంకటాచలం, శివ, అచ్యుత, శ్రీకృష్ణ, అప్పారావు, భ క్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాదిలో ప్రభుత్వ వైఫల్యం: మాజీ మంత్రి

పలాస, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో అనేక రంగాల్లో వైఫల్యాలు బయటపడ్డాయని మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం జీఎంఈ కాలనీ వైసీపీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ నిర్వహించిన వెన్నుపోటు దినానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం ద్వారా ఈ ప్రభుత్వంపై వారి నిరసన తెలిపారన్నారు. పలాసలో మట్టి, ఇసుక, కంకర దోపిడీ జరుగు తోందని, బెల్టు షాపులు, మద్యం దుకాణాల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

న్యూస్ బాక్స్

నేడు మండల సమావేశం

ఎల్.ఎన్.పేట, జూన్ 5(ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాల యంలో శుక్రవారం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో పి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఆర్.జ్యోతిలక్ష్మి అధ్యక్షతన జరుగు సమావే శానికి ఆయా శాఖల అధికా రులు సమా చారంతో రావాలని, సభ్యులు, సర్పంచ్‌లు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

ఈవోగా రామచంద్రరావు

పాతపట్నం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పాతపట్నం మేజర్ పంచాయతీ ఈవోగా వున్న రామచంద్రరావు డెప్యుటేషన్‌పై గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రాజాం మండలం నందబలగ పంచా యతీలో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తు ఇక్కడికి వచ్చారు. అలాగే పాతపట్నం జూనియర్ అసి స్టెంట్‌గా ఉరిటి రాజేష్ గురువారం బాధ్య తలు చేపట్టారు. ఈయన నరసన్నపేట నుంచి పదోన్నతిపై ఇక్కడికి ఇచ్చారు.

అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

వజ్రపుకొత్తూరు, జూన్ 5(ఆంధ్ర జ్యోతి): తీరప్రాంతాల్లో అపరిచితులు కని పిస్తే సమాచారం అందించాలని భావన పాడు మెరైన్ సీఐ రాము అన్నారు. గురు వారం రాత్రి వజ్రపు కొత్తూరు మండలం రామకృష్ణాపురంలో పల్లెనిద్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలతో మాట్లా డారు. తీరప్రాంత గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఏ సమయంలో ఏ సాయం కావాలన్నా సమాచారం ఇస్తే తాము గ్రామానికి చేరుకుంటామన్నారు. సముద్రం లో చేపల వేటకు వెళ్లే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింత హేమారావు, మాజీ సర్పంచ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణల పరిశీలన

హరిపురం, జూన్ 5(ఆంధ్రజ్యోతి): హరిపురం ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణలు చేసి కాలువలపై చేపట్టిన అక్రమ నిర్మాణాలను గురువారం తహసీ ల్దార్ మిస్కా శ్రీకాంత్, ఏఎస్ఐ శేఖర్ తది తరులు పరిశీలించారు. గ్రామానికి చెందిన ఉయ్‌ఫర్ ఆల్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహ కుడు గొలుసు మురళి ఇటీవల ఆక్రమణ లపై పలాస ఆర్డీవోకు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు హరిపురం- బాలిగాం కూడలి నుంచి రట్టి రోడ్డు వరకు ఆక్రమణలను పరిశీలించారు. మురికి కాలువపై నిర్మాణాలు చేపట్టడం, రోడ్డుపైనే దుకా ణాలు ఏర్పాటును చూసి అవాక్కయ్యారు. ఆక్రమణలను వెంటనే స్వ చ్ఛందంగా తొలగించాలని, లేకుంటే తామే తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అంద జేయనున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో సర్వేయర్ బాబూరావు, ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వో గజపతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కరువై.. ఆహ్లాదం కనుమరుగై

(ఐదో పేజీ తరువాయి)

ప్రారంభించారు. నెహ్రూపార్కుగా నామ కరణం చేశారు. అప్పటి మునిసిపల్ ఛైర్మన్, ప్రస్తుత ఏపీ ట్రేడ్‌ప్రమోషన్ కార్పో రేషన్ ఛైర్మన్ వజ్జ బాబూరావు ఆధ్వ ర్యంలో మూడేళ్లపాటు పార్కును ఆహ్లా దంగా ఉంచారు. చుట్టూ కంచెతోపాటు పార్కులో సుందరీకరణ, పిల్లలు ఆహ్లాదం కోసం బల్లలు, చిన్నచిన్న బొమ్మలు, పూల మొక్కలు, గడ్డి పెంచుతూ పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. అనంతరం అధికారులు, పాలకులెవరూ దీనిని పట్టిం చుకోకపోవడంతో.. ప్రస్తుతం పార్కు నామ రూపాలే లేకుండా పోయాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో పార్కు అభివృద్ధికి రూ.45లక్షలు మంజూరు చేశారు. ఉన్న గట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తు చేయడం, చెరువులో చుట్టు ప్రహరీ నిర్మిం చి సగంలో పనులు నిలిపేశారు. విజయ వాడకు చెందిన ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించి.. ఇంజనీరింగ్ అధికారులు చేతు లు దులుపుకొన్నారు. పనులేవీ పూర్తికాక పోవడంతో పార్కు నామరూపాలు లేకుం డా.. స్వరూపమే మారిపోయింది. ప్రస్తుతం ఈ పార్కును వాకర్లు వినియోగించు కుంటున్నారు. వారే స్వచ్ఛందంగా పార్కు చుట్టూ బల్లలు వేస్తు ప్రజలకు ఉపశ మనం కలిగిస్తున్నారు. దీనికి కాపలా అంటూ ఎవరూ లేకపోవడంతో రాత్రులు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. దీని నిర్వహణ మునిసి పాలి టీయే చూడాల్సి ఉండగా.. అధికా రులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికా రులు, పాలకులు స్పందించి ముత్యాలమ్మ కోనేరు-నెహ్రూ పార్కు సుందరీ కరణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

10 నుంచి సీతారామాలయ వార్షికోత్సవం

కొత్తూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కొత్తూరు సీతారామాలయ అష్టమ వార్షికో త్సవం ఈనెల 10 నుంచి 12 వరకు నిర్వ హిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలి పారు. మూడు రోజుల పాటు తిరువీధి, మంగళహారతి, మంత్రపుష్పం, సీతారామ కల్యాణం, పూర్ణాహుతి, నారాయణ సమా రాధన నిర్వహించనున్నామన్నారు. ఈ మేరకు గురువారం పోస్టర్లను ఆవిష్క రించారు. భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.